## క్లుప్తంగా

### జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం



రమేష్, శేఖర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నిర్వాహకులు, క్రీడాకారులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. 28 జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నీ విజేతకు ట్రోఫీతోపాటు రూ.30 వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. క్రికెట్ ప్రేమికులు రమేష్, శేఖర్ స్మారకార్థం ఈ టోర్నీని స్థానిక సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తున్నారు. ఉదయం తొలి మ్యాచ్ చందు లెవెన్, చిట్టిబాబు లెవెన్ జట్లు మధ్య జరిగింది. చందూ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. నాలుగు రోజులపాటు నిర్వహించనున్నారు. 10 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఉంటుంది. పోటీలను విశ్రాంత ఎంఈఓ బంకుపల్లి చంద్రశేఖర్, స్థానిక సీనియర్ క్రికెటర్ నక్క రాములు ప్రారంభించారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### వితరణ..



శ్రీరాములకు నగదు అందజేస్తున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

జలుమూరు: మండలంలోని చల్లవానిపేటకు చెందిన బొమ్మాళి శ్రీరాములు పక్షవాతంతో బాధపడుతున్నారు. ఆయనకు గురువారం మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు రూ.10 వేల నగదు అందించారు. శ్రీరాములు గతంలో జట్టు కలాసీగా చేసేవారు. మే డే సందర్భంగా అతనికి మైత్రీ ఫౌండేషన్ సభ్యులు ప్రతినెలా ఒకరు చొప్పున కొంత మొత్తం నగదు అందించేందుకు తీర్మానించినట్లు ఫౌండేషన్ ప్రతినిధి మెండ రామారావు తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు మెండ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### పెట్రోల్ బంకులో తనిఖీలు



డీజిల్ నాణ్యతను పరిశీలిస్తున్న విజిలెన్స్ సీఐలు

నరసన్నపేట: స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. నాణ్యతాప్రమాణాలను, కొలతలను, ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. విజిలెన్స్ సీఐలు సతీష్ కుమార్, రవిప్రసాద్ మాట్లాడుతూ.. విజిలెన్స్ ఎస్పీ భార్గవ ప్రసాద్ ఆదేశాలతో ఈ తనిఖీలు చేపట్టామన్నారు. పూర్తి వివరాలు ఎస్పీకి నివేదిస్తామన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు, నరసన్నపేట డీటీ శరత్, విజిలెన్స్ ఎస్ఐ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

సారవకోట: మండల కేంద్రంలోని ఉజ్జయిని అమ్మవారి ఆలయ వార్షికోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని వెండి ఆభరణాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కుంకుపూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### దరఖాస్తుల ఆహ్వానం

మెళియాపుట్టి: ఈ నెల 11వ తేదీ ఉదయం స్థానిక ఏకలవ్య పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తరగతిలో బాలికలకు-2, 8వ తరగతిలో బాలురు-1, బాలికలు-1, 9వ తరగతిలో బాలురు-1 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ-బాలికలు-2, బైపీసీ బాలురు-5, హెచ్ఈసీ బాలురు-15, బాలికలు 15 సీట్లకు ఖాళీలు ఉన్నాయన్నారు. పాఠశాల విద్యార్థులకు మాత్రమే ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల మిగులు సీట్ల కోసం దరఖాసు చేసుకున్న విద్యార్థులకు రాతపరీక్ష తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

### క్రికెట్ విజేతగా బసివలస

నరసన్నపేట: మండలంలోని చిక్కాలవలస పంచాయతీ మామిడివలస యూత్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఫైనల్‌లో బసివలస-బాలసీమ జట్లు తలపడ్డాయి. బసివలస జట్టు విజేతగాది. తొలిత బ్యాటింగ్ చేసిన బసివలస 57 పరుగులు చేసింది. 58 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన బాలసీమ 52 పరుగులకే ఆలౌట్ అయింది. మొత్తం 29 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

# అంగన్‌వాడీ చిన్నారులు.. ఉక్కిరిబిక్కిరి

- ఇరుకు గదుల్లో విద్యాభ్యాసం
- ఉక్కపోత తాళలేక ఇబ్బంది పడుతున్న వైనం
- అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవుల ఊసెత్తని ప్రభుత్వం



హిరమండలం కల్లట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

హిరమండలం: రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇరుకు గదులు, వెంటిలేషన్ లేని ప్రైవేట్ గదులు కావడంతో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం.. అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రం సెలవులు ఇవ్వడం లేదు. హాజరుశాతం తగ్గుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. చిన్నారుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో తెలియని పరిస్థితి. చిన్నారులకు వేసవిలో సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**247 అంగన్‌వాడీ కేంద్రాలు..**

కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 247 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. 172 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 75మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో సుమారు 574 మంది గర్భిణులు, 702 మంది బాలింతలు, ఆరు నెలలు నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు 3259 మంది, మూడు నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులు 1,828 మంది ఉన్నారు. 247 అంగన్‌వాడీ కేంద్రాలంటే.. 94 సొంత భవనాలున్నాయి. 99 కేంద్రాలు అద్దె భవనాలలో ఉన్నాయి. 54 (రెంట్ ఫ్రీ) పలు ప్రభుత్వ భవనాలలో నిర్వహిస్తున్నారు.

**సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలం..**

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నప్పటికీ సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అవుతోందని వాపోతున్నారు. చాలా అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేటు భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. ఆయా కేంద్రాల్లో ఇరుకు గదులు ఉండటంతో ఉష్ణోగ్రతలతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉష్ణోగ్రతల కారణంగా చాలావరకు చిన్నారులను కేంద్రాలకు పంపించడంలేదు.

**సెలవులు ప్రకటించాలి**



ఎండలు తీవ్రంగా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా ఎండలు కాసే అవకాశం ఉంది. అధికారులు స్పందించి పాఠశాలలు, కళాశాలలకు సెలవుల మాదిరిగా అంగన్‌వాడీ కేంద్రాల విషయంలో నిర్ణయం తీసుకోవాలి.

– సిర్ల ప్రసాద్, సీఐటీయూ నాయకుడు

**ఉత్తర్వులు రాలేదు**



వేసవి సెలవులపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. మే 1 నుంచి 15వ తేదీ వరకు ఆయాలు, 16 నుంచి 31వ తేదీ వరకు టీచర్లకు సెలవులు ఇచ్చాం. ఈ నెల రోజుల్లో తొలి 15 రోజులు టీచర్లు, తర్వాతి 15రోజులు ఆయాలు అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి కార్యకలాపాలు నిర్వహించాలి.

– యు.విమలకుమారి, సీడీపీఓ, కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో సింహాచలం సంఘటన

- పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే సింహాచలం వరహానరసింహ స్వామి ఆలయంలో ఏడురుగు భక్తులు మృతి చెందారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ క్రమ శిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 20 రోజుల క్రితం పనులు పూర్తి చేసిన గోడ కూలిపోయి ఏడు మంది మృతి చెందారని ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. గోడ నిర్మాణాన్ని కూటమి నాయకుల అనుయాయులకు అప్పగించి పర్యవేక్షణ లేకపోవటంతో ఇష్టారాజ్యంగా పనులు జరిగాయన్నారు. గోడ కూలిపోవటానికి కారణమైన బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, దేవాదాయ శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా.. ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటున్నాయన్నారు. గోదావరి పుష్కరాలు సందర్భంగా జరిగిన తొక్కిసలాట కారణంగా 29 మంది మరణించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిక్కట్లు కోసం వచ్చిన ఆరుగురు భక్తులు మృతి చెందారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో అనేక ఆవులు, దూడలు మరణించాయని గుర్తుచేశారు. శ్రీకాకుళం జిల్లాలోని గార మండలంలోని శ్రీకూర్మంలో కొలువైన కూర్మనాథని ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయన్నారు.

**వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రెడ్డి శాంతి**

మెళియాపుట్టి: మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామంలో ప్రతిష్ఠించిన వేంకటేశ్వర ఆలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తను సత్కరించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సృజనకు అభినందన



సృజనను అభినందిస్తున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన కూటికుప్పల సృజనను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ గురువారం రావికండిపేటలో అభినందించారు. సృజన మండలంలోని తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సృజన భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లాకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సృజన తల్లి మండలంలోని కొత్తవలస ఎంపీటీసీగా ఉన్నారు. పార్టీ నాయకుడు గురుపల్లి రవికుమార్, విద్యార్థిని తండ్రి సన్యాసిరావు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

నరసన్నపేట: స్థానిక కోవెల వీధిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శుక్రవారం జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రభాకరరావు గురువారం తెలిపారు. ఆర్థోపెడిక్, కార్డియాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు వస్తున్నారని.. విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ తనిఖీలు చేసి ఉచితంగా మందులు సరఫరా చేస్తామన్నారు. అనంతరం సంఘం సమావేశం నిర్వహిస్తామన్నారు.

## మూడు పోలీస్ స్టేషన్లకు భవనాల మంజూరు



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నరసన్నపేట: నియోజకవర్గ పరిధిలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు మంజూరయ్యాయని నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేటలో స్టేషన్‌కు నూతన భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీఈ కోదండరావు, ఏఈ పి.రాంబాబు, తరుణ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసన్నపేటలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలన చేస్తున్నామన్నారు. పూర్వ పోలీస్ స్టేషన్ స్థలం అనువుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని డీఈ కోదండరావు తెలిపారు. పోలాకి, జలుమూరుల్లో కూడా కొత్తగా పోలీస్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నామని డీఈ తెలిపారు. నరసన్నపేట మండల సర్వేయర్ అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణ!

- చోద్యం చూస్తున్న అధికారులు
- సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు



జోగి చెరువు గర్భంలో ఫిల్లర్లు వేసేందుకు గోతులు తవ్విన దృశ్యం

నరసన్నపేట: నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటలో చెరువుల ఆక్రమణలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. గడిచిన ఏడాది కాలంలో ఇవి మరింతగా పెరిగాయి. అధికార టీడీపీకి చెందిన కార్యకర్తలే చెరువులను చెరబడుతున్నారు. తాజాగా శివనగర్ కాలనీలోని బొరిగివలస రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 18లో ఉన్న జోగి చెరువుపై టీడీపీ ఆక్రమణలదారుల కన్ను పడింది. చెరువు గర్భాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టేందుకు ఉపక్రమిస్తున్నారు. లక్షలాది రూపాయల విలువ కలిగిన ఈ చెరువును ఆక్రమించుకుంటున్నారు. ఒకరు చెరువు గర్భంలోనికి మట్టి వేసి ఆక్రమణలకు పాల్పతుండగా.. మరొకరు ఏకంగా ఫిల్లర్లు వేసేందుకు గొతులు తవ్వారు. ఈ ఆక్రమణలపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది. ఈ చెరువు ఆక్రమణపై అటు పంచాయతీ, ఇటు రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. చెరువుల ఆక్రమణలను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన రెవెన్యూ యంత్రాంగం బాధ్యతగా పనిచేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నరసన్నపేట పట్టణంలో ఈ ఏడాది కాలంలో విలువైన స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నాయని, రెవెన్యూ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**పనులు నిలిపివేయించాం..**

ఈ ఆక్రమణల విషయంపై వీఆర్వో అఖిల, సర్వేయర్‌లకు తగిన సూచనలు చేశాం. ప్రస్తుతానికి పనులు ఆపించాం. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. తెలిపారు.

– తహసీల్దార్ సత్యనారాయణ, నరసన్నపేట

**చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..**

ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు గర్భంలో నిర్మాణాలు చెప్పడం చట్ట రీత్యా నేరం. తమకు సమాచారం వచ్చిన వెంటనే సిబ్బందిని పంపించి పనులు నిలిపివేయించాం. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– ద్రాక్షయిని, ఈఓ, నరసన్నపేట

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కొత్తూరు: సమాన పనికి సమాన వేతనం కల్పించాలని జీడి పిక్కల పరిశ్రమ యజమానులకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ జడ్జి కె.రాణి ఆదేశించారు. మండలంలోని మెట్టూరులో గురువారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలన్నారు. బాలలతో పనులు చేయించడం నేరమన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అప్పారావు, ఉపాధ్యక్షుడు చల్ల రవికుమార్, ఏజీపీ రాడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కావేరమ్మకు ప్రత్యేక పూజలు



ముర్రాటలు తీసుకువెళ్తున్న భక్తులు

ఆమదాలవలస రూరల్: మండలం రామచంద్రపురం-చెవ్వాకులపేట గ్రామాల మధ్యలో అమ్మవారికి మండపాన్ని రామచంద్రపురం గ్రామస్తులు నిర్మించారు. మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు, ముర్రాటలు సమర్పించి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండపం ఆవరణలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంత గ్రామస్తులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోరాటాలతోనే హక్కుల సాధన



నరసన్నపేట: ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్న మెకానిక్ సంఘం ప్రతినిధులు



ఆమదాలవలస: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నాగమణి, తదితరులు



సరుబుజ్జిలి: మే డే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు



నరసన్నపేట: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కేసీహెచ్‌బీ గుప్త



కొత్తూరు: మే డే వేడుకలు నిర్వహిస్తున్న పలు కార్మిక సంఘాల నేతలు, కార్మికులు

పోరాటాలతోనే హక్కులను సాధించవచ్చని వక్తలు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై 'మే డే' ప్రాధాన్యతను వివరించారు. కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక జెండాను ఆవిష్కరించి, ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులను సత్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్

## వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

ఎల్.ఎన్.పేట: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాల కమిటీల నియామకం పూర్తయిందని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్.ఎన్.పేట మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్లుగా ఈగల చిన్నారావు, రెడ్డి లక్ష్మణరావు, జనరల్ కార్యదర్శులుగా కెల్ల గణపతి రావు, ముద్దాడ లక్ష్మణరావు, పుట్ట లింగమూర్తి, మామిడి అన్నాజీరావు, కార్యదర్శులుగా తరణి పండా, రేగాన మోహన్‌రావు, పొన్నాన వెంకట రమణ, శిమ్మ తేజేశ్వరరావు, చెట్టు రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా బూర సాయిరాజ్, గుండపు సాయిరాజ్, ఇప్పిలి త్రినాథరావు, పప్పల వాసుదేవరావు, ఒమ్మి కృష్ణంనాయుడు, బొంగు లక్ష్మణమూర్తి, కోటిపల్లి ఆనందరావు, మూకళ్ల మహేంద్ర, యారబాటి గణపతిరావు, ముద్దాడ రాజారావును నియమించారు.

### హిరమండలం ..

వైస్ ప్రెసిడెంట్లుగా శిమ్మ తేజేశ్వరరావు, బెవర గంగాధరరావు, జనరల్ కార్యదర్శులుగా వంగపల్లు లక్ష్మీనారాయణ, లుకలాపు విగ్నేశ్వర వరప్రసాద్, మూకళ్ల చిన్నయ్య, పెద్దింటి గోపాలరావు, కార్యదర్శులుగా బౌరి మురళి, గడే సుధీర్, వంజరాపు జ్యోతి, అంగూరు భాస్కరరావు, కేలం నర్సింహమూర్తి, కార్యవర్గ సభ్యులుగా మీసాల రామారావు, పొట్నూరు లక్ష్మి, తామాడ చిన్నమ్మడు, తోనంగి సుశీల, సవర సీత, పంగ జగ్గారావు, చింతం నర్సింహమూర్తి, గేద్ల సింహాచలం, పెద్దిన ఉమామహేశ్వరరావు, చీడి వసంతరావును నియమించారు.

### పాతపట్నం ..

వైస్ ప్రెసిడెంట్‌లుగా గోకవలస రామారావు, పనుకు మోహన్, జనరల్ కార్యదర్శులుగా గురాడి అప్పన్న, టంకాల సుధ, చీకటి పద్మరాజు, సవిరిగాన శ్రీను, కార్యదర్శులుగా గోళ సంజీవరావు, మజ్జి వరదరాజు, సత్య బిస్వాల్, చింతాడ త్రినాథరావు, బోను సంతు, కార్యవర్గ సభ్యులుగా మజ్జి తిరుపతిరావు, కొయ్య నాగరాజు, పిన్నింటి ఫల్గుణ, లుకలాపు లక్ష్మణరావు, వంజరాపు మురళి, దువ్వారి జోగారావు, మొయ్యి రామయ్య, బమ్మిడి శేఖర్, కె.చలపతిరావు, బెజ్జిపల్లి శ్రీధర్ ఉన్నారు.

### మెళియాపుట్టి ..

వైస్ ప్రెసిడెంట్లుగా బమ్మిడి పున్నయ్య, హరిశ్చంద్ర సామల్, జనరల్ కార్యదర్శులుగా కరణం శశిభూషణరావు, బైపోతు తేజారావు, తెంబూరు ప్రసాదరావు, సవర రంగారావులు, కార్యదర్శులుగా కమ్మకట్ల తేజేశ్వరరావు, రండి శ్రీరాములు, దువ్వాడ బాలరాజు, భాస్కర్ దాస్, కోట సంజీవరావు, కార్యవర్గ సభ్యులుగా తాడేల రామరాజు, పెద్దింటి కోదండరావు, వట్టికుళ్ల శంకరరావు, జొన్న మురళి, పరపాటి యోగేశ్వరరావు, కలారి శేషగిరిరావు, పొట్నూరు జగన్, డొలుబేర జమ్మయ్య, పడాల శ్రీను, ఉల్లాస రవికుమార్ ఉన్నారు.

### కొత్తూరు ..

వైస్ ప్రెసిడెంట్లుగా ఒనుము లక్ష్మీనారాయణ, యర్లంకి ధర్మారావు, జనరల్ కార్యదర్శులుగా టంకాల రమణారావు, బూరాడ సంజీవరావు, తిర్లంకి కృష్ణమోహన్, బొమ్మాళి నగేష్, కార్యదర్శులుగా ఎద్దు హరిదాస్, బోడసింగి గిరి, తులాల తులసి, సిరిపురం హరీష్, దారపు నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా జి.జనార్దనరావు, వాన తిరుపతిరావు, రెడ్డి నర్సింహ, చల్ల రవి, గేదెల వాసు, గార రాజుల నాయుడు, పసుపురెడ్డి అశోక్, సవర సుశిక, డోల లోకేష్, మొగదవలస పాపారావు, సవర రంగయ్య, సవర రమేష్, గొంటి రమేష్‌ను నియమించారు.

**నరసన్నపేట నియోజకవర్గం..**

### నరసన్నపేట ..

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ మండల వైస్ ప్రెసిడెంట్లుగా నేతింటి రాజేశ్వరరావు, కింతలి చలపతిరావు, జనరల్ కార్యదర్శులుగా యాళ్ల పాపారావు, ధర్మాన బాబూరావు కొంక్యాన నర్సింహమూర్తి, పాగోటి జానకిరామ్, చింత సత్యం, కార్యదర్శులుగా యాళ్ల జగన్నాథం, ఇసా మోహన్‌రావు, పులసరి అప్పన్న, యగళ్ల వేణుగోపాలరావు, పాగోటి జానకిరామ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పసుపు రెడ్డిసూరి, సడగాన సింహాచలం, కోల ఈశ్వరరావు, సబ్బ పోలినాయుడు, కోరుకొండ సింహాచలం, ధర్మాన శ్రీనివాసరావు, అరవల ఆదినారాయణ, బైరి నీలయ్య, ముద్దాడ కృష్ణ, చింతు మోహన్, నడిమింటి మోహన్‌రావు, బడ్డి రమణ, మార్పు సింహాచలం, మొయ్యి రమేష్, లబ్బ రమణ, మారెళ్ల కృష్ణను నియమించారు.

### సారవకోట ..

పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్లుగా బొంగు కొండయ్య, మజ్జి అప్పన్న, జనరల్ కార్యదర్శులుగా ధర్మాన రామకృష్ణ, గొర్లె ఢిల్లీశ్వరరావు, పోలాకి కేశవరావు, జి.గోవింద్, కార్యదర్శులుగా బోర శ్రీరామ్మూర్తి, వెలమల సింహాచలం, చలపాక శ్రీనివాస్, రావాడ భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కోరాడ అప్పయ్య, కొడుసు ఆదినారాయణ, చివితి నూకయ్య, గొంటి వెంకటరమణ, జాలారి రాము, పేడాడ శ్రీనివాసరావు, జన్ని భాస్కరరావు, మెండ ముఖలింగం, గొలివి ఉమామహేశ్వరరావు, వాబ నాగేశ్వరరావు, కురమాన లక్ష్మీనారాయణ, రొక్కం శ్రీను, మెండ రామకృష్ణ, కత్తిరి అప్పలనాయుడు, పొన్నాన హరిప్రసాద్ సప్ప శ్రీనును నియమించారు.

### పోలాకి ..

పోలాకి: వైస్ ప్రెసిడెంట్లుగా రావాడ అప్పన్నరాజు, సుంకరి రాంబాబు, జనరల్ సెక్రటరీలుగా కొయ్యాన కృష్ణ, రాయల మల్లేసు, పాలిన కృష్ణమూర్తి, ఎం.వి.వి.ఎస్.ప్రసాద్, సెక్రటరీలుగా నందుపల్లి పైడయ్య, దుర్రు అచ్చెయ్య, కూన గోవిందరావు, గొల్లంగి కృష్ణారావు, సోమరాజు పాపారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దుంగ కరువునాయుడు, బొజ్జ జగన్నాథం, డొంకాన అసిరినాయుడు, దోను నూకరాజు, దండుపాటి సూర్యనారాయణ, తూలుగు సురేష్, మల్ల రవి, నీలాపు అసిరినాయుడు, పల్లి గోపాలరావు, బోర అప్పలరాజు, కూన ఢిల్లేశ్వరరావు, పైల లక్ష్మీనారాయణ, చింతాడ భీమారావు, మిత్తన శ్రీనివాసరావు, సింగుపురపు జగదీశ్వరరావు, ఉప్పాడ రామకృష్ణను నియమించారు.

### జలుమూరు ..

జలుమూరు: వైస్ ప్రెసిడెంట్లుగా బి.వి.రమణమూర్తి, పాగోటి రాజప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శులుగా సేపాన మోహన్‌రావు, నడుపూరి గోవిందరావు, మూకళ్ల సత్యం, పెరుమాళ్ల తవిటి నాయుడు, కార్యర్శులుగా బోర రామకృష్ణ, కూన రంగారావు, తండ్యాల కనకయ్య, పంగ వసంత, తాన్ని చిన్నప్పన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.అప్పారావు, వాన గోవిందరావు, టి.రమణ, జి.లక్ష్మణరావు, పి.రామకృష్ణ, కొర్ను రాజు, రెడ్డి అప్పారావు, సోమినేని కృష్ణ, సి.హెచ్.జోగారావు, వి.నీలం నాయుడు, కె.రాజారావు, అల్లు దాలప్పన్న, నాగం గిరి, నక్క అప్పలనాయుడు, ధర్మాన శిమ్మన్న, అన్నెపు నాగును నియమించారు.

## ఇన్‌చార్జి ఈఓగా శివాజీ

హిరమండలం: స్థానిక మేజర్ పంచాయతీ ఇన్‌చార్జి ఈఓగా ఐ.శివాజీకి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా పంచాయతీ అధికారి నుంచి ఉత్తర్వులు అందినట్లు ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ గురువారం తెలిపారు. మేజర్ పంచాయతీ ఈఓ దీర్ఘకాలిక సెలవులు పెట్టారు. మండలంలోని గులుమూరు పంచాయతీ కార్యదర్శి శివాజీకి ఇన్‌చార్జి ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.